3455

[illegible]

SL no. 495

శ్రీరస్తు

శ్రీరామచంద్ర గురుపరబ్రహ్మణేనమః

భక్తియోగసారంబును

ముముక్షుజనాహ్లాదకరంబునునగు

శ్రీరామభద్రశతకము.

ఇయ్యది

లగుడువంశ పయఃపారావార రాకాసుధాకరులగు

శ్రీకన్నయ్యనాయులయందు

కృతి

—:0:—

ఇయ్యది

శ్రీరామచంద్ర చరణారవింద మకరందాస్వాదన

డెందేందిరుండగు

సిముఘకవి

శ్రీ వెంకట్రాజకవి విరచితం

ఇందు పంచపాద సప్తపాద అష్టపాద వృత్తములున్నవి.

——(0)——

విశాఖపట్టణము:

విజయ రామచంద్ర ముద్రాక్షరశాలయందు

ముద్రితము.

—):0:(—

1911.

శ్రీరాములు.

అవిఘ్నమస్తు.

రామభద్రశతకము.

శా॥ శ్రీమన్మంగళ దేవతానిలయమై చెన్నొందుచున్నట్టి సద్బ్రా
మాడింభక పత్నిసన్నిహితమై భాసిల్లుచున్నట్టి యీ। భూమిన్ కృష్ణ
సుదేవియాహ్వాయపురిన్ బల్ ధామ కన్నయ్యనా। యామందారులు
లౌడుయాభిజన క్షీరాంభోధిరాజద్విశల్॥

వీరిపితామహుండు॥

క॥ ముసలయ్యనాయ సుగుణులు। ముసలిసదృక్షులు ప్రతాప ము
ఖ్యతదనరెన్। అసమాన యశస్స్ఫూర్తిని। పసగల దశదిశలబర్వె ప్రా
జ్ఞులునగుచున్॥

క॥ తనపత్ని యెరుకమాంబా। వనితామణి సుగుణమణియు వర
రేవతినా। వినుతిగనె సర్వశుభముల। ఘనతన్ సతతాన్నదాన కలిత
కరయునై॥

క॥ వారికిపుత్రులు గుణముల। వారిజలోచనునిసాటి వరలుదశ
దిశ। స్ఫూరిత భూరియశంబున। గౌరయ నాయాంహ్వాయుండు ఘన
రా[illegible]ులన్॥

క॥ తనసతి సోమాంబయు స। ద్వినయశ్రీలంచుపద్మ విఖ్యాతిగనెన్।
అనుదినము నతిథి జనముల। మహిజేయుచు నన్నదాన మహిమన్
దనరెన్॥

క॥ గౌరయ్య సోమమాంబా। భూరిశ్రీపాండుసృపతి పత్నియును। తీ। ఆమాధి దనరువీరికి। భూరియశోదారగుణులు పంచజపుత్రుల్॥

గీ॥ పంచపాండవులనమించి ప్రౌఢిగాంచి। రఖిలదిశల లసత్కీర్తి యావరింప। దూహ్యలనుగంధసింధుర తృటీతహయులు। సప్తసంతానని ర్మితజ్ఞప్తులగుచు॥

వీరలెవరెవరంటే॥

సీ॥ పున్నమజాబిల్లి బోలులసత్కాంతి కన్నయనాయ సద్ఘనులు దనరు। గొప్పదానములందు చెప్పశక్యముగాని అప్పలస్వామి నాయాఖ్యులలరు। పరమకృపారస స్ఫూర్తిస్వాంతమునందు హరియన యెరకయ్య బరగుచుండు। అసమానయశమున దశదిశస్ఫూర్తియా ముసలయ్యనాయసద్రసికులలరు। కామితఫల వరదాన కలితులైన। స్వామినాయులు దనరును సరసమతులు। పంచపాదపములయట్లు పంచపాండ। వులసదృశత సత్కీర్తిలలితులైరి॥

వీరియందగ్రజుండగు కన్నయ్యనాయులు॥

సీ॥ ఘనసార ఘనసార ఘనసారసదృశమా కారుణ్యరుచిర వాగ్గీరతములు। సారంగసారంగ సారంగసంకాశ హాసశోభనచక్షు భాసురములు। రాజరాజసురా జరాజాంహ్వాయులబోలు యశప్రతాపత్కృపావసువులందు। హంసహంససుహంస హంససదృశమా గంభీరనఖధీర ఘనసువిద్య। లనుచు ప్రఖ్యాతి దశదిశ ఘనసుకవులు। వినుతిజేయంగ మించెను ఘనతకృష్ణ। దేవియాంహ్వాయ సద్గాత్రిమధామలౌడు। కన్నయాంహ్వాయనాయులు కమ్రివచులు॥

గీ॥ పరగమాంధాతృ శిభికర్ణ ప్రౌఢిమేఘు। కంధికల్పక సురభి సద్ఘనహిమాంశు। సదృశవరదాన దానసంసిద్ధబుద్ధి। లగుడు కన్నయ్యనాయ సత్సుగుణులరయ॥

అవతారిక.

సీ॥ బుద్ధిసురాచార్యు బోలుగాంభీర్యత ఘనపరిత్పతి తేజి కమలమి త్రు। శాంతిశోభనముల ఘనహిమాంశునిమారు నలనలకూబరు నధి కశౌర్య। మందునగాంగేయు చందనవరకృపా నందనందనదృశా నంద భావు। ఘనపరాక్రమ సత్వమున మృగేంద్రఖగేంద్ర భోగవృధ్రశ్రవృ భక్తియందు। సనకసనందన ఘనతనారదను ప్రహ్లాదస్పర్శన పుత్రమో దితాంనే। లనజగంబుల మిగుల ప్రఖ్యాతిగాంచె। లగుడు వంశాబ్ధిచం ద్రులు సుగుణయుతులు। దానరాధేయు లమిత సజ్జనవిధేయు। కన్న యాంహ్వాయనాయులు కమ్రివచులు॥

ఉ॥ తమ్మిబిడారులే మగువ తమ్మకుకొంజిగి దమ్మ చూలికిన్। త మ్ముడుసోయగంబు మెయిదమ్ము: విందుకులమ్ము పాదుశా। తమ్ముడు పె ద్దపల్కు విన ధర్మజు తమ్ముడు గెల్పు పౌరిషియం। దిమ్మహి తొడువంశ భవు యిందుసదృక్షులు కన్నయాంహ్వాయుల్॥

సీ॥ శ్రీరామ సదృశమై చెన్నొందు కన్నయ్య జానకిసదృశమా చ ల్లయాంబ। శ్రీలశంకరుసాటి చెన్నొందు కన్నయ్య శివసదృక్షతదగుచ ల్లయాంబ। సర్వవిద్యలధాత సధృశమా కన్నయ్య సరసభారతియగు చల్లయాంబ। బుద్ధిబృహస్పతి బోలు శ్రీకన్నయ్య యలతారయన చల్ల యాంబకలరు। పంచకన్యలతోసాటి మించిపతికి। తగినపరిచర్యలందున మిగులభక్తి। గలిగి వరదానకరయునై చెలగుచున్న। చల్లయాంబిక స త్కీర్తి చెప్పతరమే॥

పీఠికీర్తి యెట్టిదనిన॥

చ॥ శరశరశారదభ్రి శశిసింహ్వా మహాశమరాళి కదృమా। కరి హరితారహీర వరకంజ సుకంజ సుకంజ కంజమా। ధరధర ధారధార ను సుధాకదళీ సదృక్షమై। ధరణిలో కన్నయాంహ్వాయుల దానయ శంబు దిశాంతపూర్ణమా॥

సీగొక శుభముహూర్తంబున॥

రామభద్ర శతకము.

క॥ నీముమకవి వంశసంభవు। ప్రముదిత సుకవీవిధేయు ప్రాజ్ఞనిన న్నుఁ। సుముహూర్తమందు బిలిచియు। క్రమమున నిట్లనియె మదిసఁ కౌతుకమలరఁ॥

క॥ ధరసప్త సంతతులలో। వర శాశ్వత పదవిలోక విఖ్యాతియునై। బరగుకృతిగాన నీవొక। హరిశతకము జేసిమాకు నంకితమిమ్మా॥

గీ॥ అనుచు తగుభంగి బహుమతులను నొసంగి। సెలవొసంగగ శతకంబు జేసినాడ। వేంకటాద్రిజాంహ్వయుండనై వెలయువాడ। సుకవులకుమ్రొక్కి కుకవుల చేరిత్రొక్కి। హరికృపన్ యిది చంద్రార్కులట్లనుండు॥

ముక్తపదగ్రస్త సీసదశక ప్రారంభః॥

కథాప్రారంభము.

శ్రీకరవసధిజా చిత్తాబ్జకమలాప్త కమలాప్తవర్ణిత కమ్రకరణ। కరణప్రభాస్తోమ పరిభూతిజలధర జలధీరవాహన జాతవరద। వరదయారసపూర వర్ధితగాంగేయ గాంగేయకమల శృంగారచరణ। చరణాజైవాతృక జైత్రనిటలభాగ భాగవతావన భవ్యభావి। భావభవకోటరూప సంపద్విశేష। శేషఫణిఖట్వాఖట్వాంగ సేవితాంఘ్రి। ధరణిశ్రీకృష్ణదేవి సత్పురసుధామ। లగుడు కన్నయ్యనాయ సత్సుగుణప్రేమ। పాహి శ్రీరామభద్ర మాంపాహిపాహి॥ ౧॥

శ్రీకరహంసజా చిత్తపుష్కరహంస హంసగంధర్వ పిత్రమరరాజ। రాజసుహృద్భోగి రాజరాజితపత్ర పత్రఖట్వాంగ ద్విడ్భంజబాణ। బాణాసురద్గర్వ ఫణిరాజద్విజస్పృహార్యమనేత్రి రజితగోత్రి। గోత్రభృత్కరలేఖ ధాత్రిధర్మసుసాల సాలమణివ్రజ స్తగితలోక। లోకబాంధవదరగోత్ర నాకస్తోత్ర। స్తోత్రకుత్కిలజద్వధూ గోత్రమిత్ర। ధరణిశ్రీకృష్ణదేవి సత్పురసుధామ॥ లగుడు॥ ౨॥

వీరనృసింహ స్తంభోద్భవభవహార హారసుహ్రాత్కాంచన వరసుపత్ర। సత్రభుగ్వ్రవార సత్రసత్రజమిత్ర మిత్రబాంధవగోత్రమేట్కళత్ర। అత్రినారదధౌమ్య యమరసన్మునిస్తోత్ర స్తోత్రబాంధవఖగత్తులితఛత్ర। ఛత్రధగద్ధగ స్తేజఖండితమిత్ర మిత్రయుతుద్విరాటి ధాతృపిత్ర। పితృవాక్యపవిత్ర శ్రీపధితపాత్ర। పాత్రపోషిత సుజనసన్మిత్రమిత్ర। ధరణిశ్రీకృష్ణదేవి సత్పురసుధామ॥ లగుడు॥ ౩॥

ఘనయశఃకుంతల కలితశ్రీరాజీవ రాజీవదళవర్ణ లలితనయన। నయనారదాది సన్మయజెటిద్వందిత వందితప్రహ్లాద వరసుభక్త। భక్తవాత్సల్యశ్రీ పద్మాక్షపద్మాప్త పద్మాప్తహరిచక్షు సద్మహంస। హంసజత్స్వర్ణిత హారశోభితకంఠ కంఠీరవదూరిప ఘనప్రతాప। తాపసస్సంఘ పుష్కరద్ధీపితహారి। హరిహరధ్ధాతృ వరరూప హరితకోప। ధరణి॥ ౪॥

బ్రహ్మాండభాండభిద్ఛేదితహరిరూప హరిరూప సైన్య నేత ప్రతాప। తాపత్రయాభీల దావానలద్రుష్టి వృష్టిజోద్భవహార వరసుధర్మ। ధర్మజిందూహృద ధర్మశోభితధర్మ ధర్మకుత్కీలభేద భర్మసత్ర। సత్రసంచాదిత సకలదూహ్నృక్ఖండ ఖండపరశుధర్మ ఖండఖండ। ఖండితద్వాచశోభిత పండితనుత। నుతహరిస్సంఘ భవభంగ పతితరంగ। ధరణి॥ ౫॥

ఘనపయఃప్రధిత వార్ధిసునామ వరధామధామనిధిస్తోమ కామరామ। రామవధూద్దామ భీమవిక్రమస్తోమ స్తోమయశఃపూరతుళితకకుభ। కకుబంతరాట్తతి కలితపూజోద్ధామ తామరసోదరప్రేమనామ। నామయశఃపూర్ణ ప్రేమితవరభక్త భక్తఖండితఖగ త్ప్రిధితహస్త। హస్తినృపదూహృదత్కాండ యమితచక్ర। చక్రివందిత యతినుత శశిసువక్త్రి॥ ధరణి॥ ౬॥

విశ్వమోహితవధూశశ్వత్ప్రిపూర్ణత పూర్ణతవరదానపుషితయార్య। యార్యవాకేస్తుత స్థితశౌర్యదానవ భంజ భంజనచిత్త విభ్రమప్రతాప। తాపాబ్ధిసుమ్కత్ప్రితాప శ్రీ భాస్కర భాస్కరకోటి ప్రపూర్ణ

తేజ। తేజవిరాట్ రాజ రాజరాజనుమిత్ర మిత్రపండితస్తోత్రి చత్రభో
గ। భోగత్యాగవిరాజిత రోగహరణ। హరణయఘయాగ సంరక్షతర
మరక్షు॥ ధరణి॥ ౭॥

ఖాండవవనదాహ ఘనధనంజయదత్త దత్త శ్వేతురనేత్ర మిత్ర తే
జ। తేజరాజవిరాజ స్థిత శ్వేతుగ్వర శ్వేతా ర్వర్ధిత పృథుశౌర్య వంది
తార్య। యార్యవిద్విషదూహ్యదాంత యగ్రజరాజ రాజరాజద్వక్త్రిర
మ్యకలిత। కలితకాపట్య కర్బురమృగధ్వంసక ధ్వంసకభార్గవద్వరసు
గర్వ। గర్వకాకోధర ద్భంజ సర్వరంజ। రంజితజ్యోతి హృదయాబ్జ ర
మ్యమిత్ర। ధరణి॥ ౮॥

వరవరాహదూరిప వర్ధితధ్వరరూప భూపతిగోపతి రూపధుర్య।
ధుర్యత్రితాప ద్విడ్ధ్వంస ధ్వంసకకామ కామశతదృశ స్తోమసుచిర।
సుచిరదోష్త్రిద్య్వక్ష శోభితపక్షిశిఖ శిఖిశిఖధృత ఫణి ప్రకటనృత్య। నృ
త్యసద్బ్రిష్మాండ భృత్యదైత్యక్షగ ఖగవిద్ధవరవార్ధి ఘననిశాంత। శాం
తశమదమచేత సత్కాంతిభావ। భావరతుద్విజ హతుద్విరాట్ భావరా
హ॥ ధరణి॥ ౯॥

ఘనయశశ్రృతగాన గానభక్తిస్థాన స్థానవార్ధినిధాన దానకలిత।
మారసుందరకార కారహారివిధార ధారధృత్ సుచిసాగ సారదనుజ।
నాగవర్ధితత్యాగ త్యాగభోగోద్భోగ భోగిరాట్ఫణయోగ యోగివం
ద్య। మండితస్మణిగండ ఖండవానరతండ తండకుండలయశ ఖండదురి
త। దండిమునిమండలస్తుత్య ఖండభృత్య। భవ్యనవ్యత్రితాప హవ్యవ
హాహూప। ధరణిశ్రీకృష్ణదేవ సత్పురసుధాము। లగుడుకన్నయ్యనాయస
త్సుగుణపేరిమ। పాహిశ్రీరామభద్ర మాంపాహిపాహి॥ ౧౦॥

సర్వత్రాంత్య నియమశృంఖల ప్రాస విషమసీసం॥

జలజాతదళనేత్ర జలజాప్తశశిగోత్ర జలధిరాజక్షేత్రి జలదగాత్ర। వి
ధిహితకటిసూత్ర విధివిధానస్తోత్ర విదితకాంచననేత్ర విశ్రుతగోత్ర। భో

గభోగచ్ఛత్ర భోగ్యరీశ్వరపత్ర భోగిభూషణమిత్ర భోగ్యసత్ర । సుర మునిస్తుతిపాత్ర సురభటోధృతవేత్ర సురవైరితృణదాత్ర సురపయాత్ర। శ్రీకరచరిత్ర సంతత శ్రీకళత్ర। లాలితపవిత్ర కలుష ముస్త్రాళిపోత్రి। ధరణిశ్రీకృష్ణదేవి సత్పురసుధామ। లగుడు కన్నయ్యనాయ సత్సుగుణ పేమ। పాహి శ్రీరామభద్ర మాంపాహిపాహి॥

ఉత్పలమాల వృత్తదశకం॥

శ్రీకరమూర్తి సాధుగణచేత నుపుష్కరవర్తిసారసా। ప్రాకమనియ్య కోటి ప్రభయంచిత దిగ్దశవర్తి భవ్యన। వ్యాకలకంఠకంఠి రమయాత్మ సుధాబ్ధిసుధాంశుమూర్తి। ద్వీడ్భీకర కృష్ణదేవి పురభవ్య సుధాములు లౌదువంశజుల్। పాకటకన్నయాహ్వయుల బాగుగబోచిన రామ భద్రులున్॥ ౧॥

పాకటనైభవాద్య మృతపాణి సుధాంధ భవాఘనాద్రిచా। మాక రధర్మఖండ నయమీన సుదృక్వధు మాధవాభవా। నీకఘు నాంధతం స హారనిర్మల ప్రజ్ఞసులోకబాంధవా। శ్రీకరకృష్ణదేవిపుర శ్రీవరధాము లు లౌదువంశజుల్। పాకట కన్నయాహ్వయుల బాగుగ బోచిన రామభద్రులున్॥ ౨॥

శ్రీకరలోకతుందకర శ్రీవిజయద్వరవింద సుందరా। నీకమిళిందదృగ్విభవ నిర్మల చారు సుమూర్తికందద్వి। ఢ్వీకరబృందవృత్తునఖా భీమ సుచారు రదస్ఫుసుందవాగ్। భీకరకృష్ణదేవి పురభవ్యసుధాములు లౌదు కన్నయణ।శ్రీకరమైనసంపదలశీఘ్రితబోచిన రామభద్రుముఖున్॥3॥

భీకరవైరిఖండ బలభిత్ ద్విప శ్రీకరపాదకాండభ। వ్యాకులమాన మానసయి భాదరశ్రీదర్ప బాహుదండ శ్రీ। లోకవిలోక చారు సుభలోల సుమధ్యనకాండఖండవా। గ్భీకరకృష్ణదేవి పురభవ్య సుధాములు లౌదువంశజుల్ । పాకట కన్నయాహ్వయుల బాగుగ బోచిన రామ భద్రులున్॥ ౪॥

ప్రాకటఖండకాండమణి ప్రజ్వలితాయుత దండమండితా। లోకఃచండభిన్న ఘనలోలసుగంధ మదేభతుండవా। గ్భీకర కాంతిగండ ధరణిదృశఖండ సుకాండకాండబల్। శ్రీకరకృష్ణ దేవిపుర సింధుగభీరులులౌడువంశజుల్।శ్రీకరకన్న యాహ్వాయుల శ్రీలలరించినరామభద్రులున్ ॥౫॥

అండజవాహనా కమలజాండ ఘనఘ్న చారుమోహనా। పండితమోఘపావన సుపద్మధృత్ భ్రమ చారు అంగనా। ఖండలస్తుత్య వాక్పదన కర్బురకుత్కీల ధర్మఖండనా। మండితముక్తభూష వరమానిత లౌడుసువంశసంభవా। దండిగకన్న యాహ్వాయను దారులబ్రోచిన రామభద్రులున్॥ ౬॥

కుండలభూమభవ్య ఘనకుత్కీల చారుతతస్వవేషవా। క్పండితపోషధ్వాంతయఘ పంచజనఘ్న రోషయంచితా। ఖండలలేఖపోష యతికారుణికాళి సుభాషువాక్సుధా। దంతిగ కృష్ణదేవి పురధాములు లౌడుసువంశసంభవుల్। చండఘృణిప్రతాపులగు శ్రీకరకన్నయనాయ పోషకా॥ ౭॥

దండిశరప్రతాప ఘనతాండవ విగ్రహరూపభవ్యద్విట్ । ఖండితచారుభూప ఘనకర్బురశైల దళిత్ప్రతాప బ్రా। హ్మాండప్రపితృగోప ఘనయంకుశజాతస్వరూప భూపబల్। దండిగకృష్ణదేవిపురధాములు లౌడుసువంశసంభవుల్। చండఘృణిప్రతాపులగు శ్రీకర కన్నయ నాయపోషకా॥ ౮॥

ఖండితకంధిగంధ ఘనకర్బురపుష్ప సుదామగంధబల్। భండన జిహ్వావాశ్రిత ఘనభాస్కరభిత్ పరిబంధభవ్యన। వ్యాండజరూపచారుచరయద్భుతమోఘక బంధధీనుతా। దండిగకృష్ణదేవిపురధాములు లౌడుసువంశసంభవుల్।చండఘృణిప్రతాపులగుశ్రీకరకన్నయనాయపోషకా॥

దండిసువర్ణవస్త్రబలు దానవఖండిత శస్త్రభవ్యవా। క్పండితమోఘస్తోత్రమునిపాలిత లాలిత తస్సహస్ర మా। ర్తాండ స్మదృక్షగాత్ర

ఘనతాండవఖండిత కాళిస్తోత్ర శ్రీ। మండిత కృష్ణదేవిపుర మాన్యులు లౌదు నువంశసంభవుల్। చండఘృణిప్రతాపులగు శ్రీకరకన్నయనాయ పోషకా॥ ౧౦॥

మత్తేభవృత్తదశకప్రారంభః॥

ఘననీలాభ్రనువాలవాల జితద్విట్ గంధాంధసంజాల శ్రీ। ఘననాకస్తుతబాల బాలశశి ధృత్వామిత్ర మిత్రాలఘు। ద్వనశృంగార నిలానిలాధృతబలా వీరాదిహాలాహలా। ఘన శ్రీకృష్ణ సుదేవిధామ లగుడు గోత్రోద్భవాకన్నయా। యనఘుల్ శ్రీ లలరంగ బ్రోచిన మహాత్మా రామభద్రప్రభో॥ ౧॥

హితబ్రహ్మాండ భవాద్రిఖండ ఫుటితద్వేదండ వేదాండమం। డిత మార్తాండ విభేదభవ్య శివరాట్ వేదండ కోదండ ఖం। డితప్రస్తాండ పిచండఖండ బలబాహాదండ శ్రీకాండబల్। హితశ్రీ లౌదు నువంశ సంభవులు కన్నానాయుండానాత్మ శ్రీ। యుతులన్ శ్రీలలరంగబ్రోచిన హాత్మ రామ॥ ౨॥

ఖగరాట్ కాండసురారిగండ తనుధృత్కల్యాణ వేధాండ శ్రీ। నగరాట్ ఖండ ప్రతాపతండధృత శ్రీనత్యాద్భుతఃకాండ శ్రీ। నగద్వాంద్వ త్పరిఖండఖండ సుచిపూర్ణాలోకతండాయశ। జ్యగ శ్రీకృష్ణసుదేవిధామ లగుడు గోత్రోద్భవాకన్నయా। సుగుణాహ్లాదుల సంపదల్ దనరగా చేపట్టు రామ॥ ౩॥

జలదగ్గాత్ర రమాకళత్ర ఘన ఘర్జ్యాజ్యాహతామిత్ర వాక్। జలజాతేక్షణ కాళిస్తోత్ర వుదధీ జాతాహితామిత్ర మిత్రలపద్గాత్ర ధృతాసుగోత్ర ఫణిరాట్యత్స్వద్భుత ఛత్ర యా। యిలలో కృష్ణసుదేవిపత్తనగృహుల్ హీరాసుతారద్యసుల్। లలనా మన్మథ లగుడు కన్నయ సిరుల్ రంజిల్లు రామ॥ ౪॥

పుషితనా[illegible]గ యమోఘభోగకమల త్సంగాంగ సంభోగశ్రీ। పుషి

తదో్యగ యమోఘత్స్యాగశయనా ఘన్నాగయోగస్తుతా। విషస భోగ సుభోగిభోగ ఘనపృధ్వీచత్ర జైత్రాఘశ్రీ। ఘుషితా లగుడు సుకన్నయాహ్వాయమహా పుణ్యాత్మ శ్రీమోఘతన్। పుషితంబిచ్చియు గాచితౌభళి సదా పూర్ణాంశ రామ॥ ౫॥

ఘనపృద్వీధృత స్పృంగశృంగ శిఖరీ గంధాంధద్విడ్భంగ భం। గనమత్స్యర్ణళిస్తుతాంగ తాంగజళతః కాంతానుకాతాయుతా। సనకాధి స్తుత రంగరంగ ఖగరాట్ సంచార సంచారద్విట్। ఘనశ్రీ లౌడు సుకన్నయాహ్వాయద శ్రీకళ్యాణ రామ॥ ౬॥

దినకృత్మూర్తిసు సాధుసాధునుత శ్రీదేవీజ్యదేవీద్వధూ। కనకద్వ స్త్రఘటిత్కటీతలల సత్కాంతానుకంతుత్యశా। ఘనపృధ్వీతల సేతసేతల తురామారామ సీతానిలా। యనఘుల్ లగుడు సుకన్నయాహ్వాయుల చేతస్తిత్య రామ॥ ౭॥

వనసంఘస్తితధామధామనిధి సద్వర్ణాంగవర్ణాంగనా। వనజద్యోవసురామరామనివహ ద్వర్ణాంగజారంగశ్రీ। ఘనదభ్రిమ్యతి గాత్రిగాత్రధృత శ్రీగంధానుగంధారిభిత్। ఘనులౌ లగుడు సువంశకన్నయమహా జ్ఞానాళిశ్రీచిత్తులన్। దినకృత్మూర్తుల బ్రోచినట్టి యనఘా దేవేశ రామప్రభో॥ ౮॥

వనజాతాంశ విరాజరాజ హాయశ్రీ వాగ్దేవ వాగ్దేవగా। ట్వనయఖ్యాత విరాజరాజహిత మిత్రామిత్రిరాడ్భంజనా। ఘనజీమూతసుకేశకేశవరమా [illegible]ంతాసుకాంతిద్యుతా। ఘనులౌ లగుడు సువంశ కన్నయమహా జ్ఞానాళిశ్రీచిత్తులన్। దినకృత్మూర్తులబ్రోచినట్టియనఘా దేవేశ రామప్రభో॥ ౯॥

చంపకమాలవృత్తదశక ప్రారంభః॥

ధరధృతిస్తుత్యసూరితతి ధర్షవిఘాతి భవాఘసంతతీ। గదభిమరజ్య

తవిభవ దర్పితమేరునగస్థితీ। మహాపరమకృపాబ్ధిసంహతివి పావనసే తనువీతిభవ్యసుం। దరతతకీర్తి కృష్ణవర దేవిలసత్పుర లగుదు కన్న యా। సరసుల శ్రీవిశేషముల చక్కగ బ్రోచిన రామభద్రులున్॥ ౧॥

పరమానుదాంధసంతతి సుభవ్యసునవ్యసు దివ్యవాక్తతీ। నరమృగ మూర్తిపూర్ణయశ నందితదిక్తతి కుందసుందరా। దరదృశదంతగ్రీవత తి దానసుమోఘ తతస్తుతీధరా। ధరతతకీర్తి కృష్ణవర దేవిలసత్పుర ధా మకన్నయా। సరసులశ్రీవిశేషముల చక్కగ బ్రోచిన రామభద్రులున్॥

సరసిజనాతిభవ్య మతిసారససారస హాసదృక్తతీ। ధరజస్నువామస్తు త్యుతతి దర్పకకోటి సదృశుమూర్తిశ్రీ। కరస్మృతిస్మృత్వాకుక్షి జగకల్పతతీ నుత వేదసంహతీ। ధరతతకీర్తి కృష్ణవర దేవిలసత్పుర॥ ౩॥

హరిహరధాతసంహనన యార్యనుతీరతి నేతవంద్యతీ। దురితవిఘా తిభవ్యమతి దుర్బలభాగవతాదరస్థితీ। శరదసదృశుమూర్తి నవసార స సంహతిభిత్ సరిత్పతీ। ధరతతకీర్తి కృష్ణవర దేవిలసత్పుర॥ ౪॥

పురహరస్తుత్యహైమవతి పూర్ణహిమాంశు సదృక్సమజ్ఞతీ। వర గుణదారసీతసతి వందితవేదవతీ ఘనాఘన। ద్వారనినదద్యుతివిభవ వ ర్ధిత దర్ధి గణాదరతతీ। దరతతకీర్తి కృష్ణవర దేవిలసత్పుర లగుదు కన్న యా। సరసులశ్రీవిశేషముల చక్కగ బ్రోచిన రామభద్రులున్॥ ౫॥

విలసిత వాఘ్యురీవిభవ వీరన్నృకేసరి హంససుందరీ। బలద్వీరదాహ రీసుగుణ పంక్తిసుధారి నరాధరీ। మహాకలుషవిదారీ రాజహరి కంధిపు రీ నవసారసత్కరీ। యిలవరకృష్ణ దేవిపుర యిందుయశద్యుతులెగుదు కన్న నా। యిలాభలకీర్తి సంపదలయందునబ్రోచిన రామభద్రులున్॥౬॥

దళితతతాసురావిసరిధర్మసుదారి నరాదరీమహా। కలుషవిదారి రాజహరి కంధిపురీ నవసారసత్కరీ। యిలవర కృష్ణదేవిపుర యిందు యసద్యుతు॥ ౭॥

ఇలధృతధృత్కారీవిభవ యీాప్సిత మేరుగిరీఘ నాఘన! ద్వ్యలసిత సుందరీయమృత పీడ్బవ ధారిను తాధరీమహా! కలియుగ మోహనారిభవ కంధిహారీ హరిపోషితత్కారీ! యిలవరకృష్ణ దేవిపుర॥ ౮॥

హలధరవైరివైరి మిళితాదరియాందరి భక్తవాగ్జరీ! భలరిపువైరివైరి భవబంధ సరిత్తారి భవ్యసుందరీ! లలనజ్యానారినారి రవనద్భుతభీత సమస్తవైరి! యీాయిలవరకృష్ణ దేవిపుర॥ ౯॥

సలిలచరీఝరీపటల చారుసుమేరు సుధర స్థిత్కారీ! మలయసమీారి కామ హిమమాహృదయత్కారీ మిత్రసుందరీ! కలియుగకీల నృచ్యకరి కమ్రికరీ భవహారిదినీహారీ! యిలవరకృష్ణ దేవిపుర యిందు యశమ్మృత కన్నయాంహ్వయా! లలితుల శ్రీవిశేషముల లక్షణమిచ్చిన రామభద్రులున్॥ ౧౦॥

శార్దూలవృత్త దశక ప్రారంభః॥

శ్రీకంజాతధళాక్షభద్రవచనా శ్రీవత్సదక్షక్రతో! స్తోకానేక విపక్ష శిక్షవిమల స్తోయాంబుధాద్యక్షబల్! రాకాసీతమయూఖ బింభముఖ సిక్షారామద్విడ్భేధయీా! లోకాస్తోక సుకృష్ణ దేవిపుర సుస్తోకుల్ సదా దానవాక్! టీకుల్ లగుడు సుకన్నయాహ్వయుల టీవిన్ బ్రోచు రామప్రభో॥ ౧॥

శ్రీకంజాత హితాక్షభక్తజన సుసేవ్యయాంబుదాధ్యక్షబల్! పాకారి ద్వ్యరి శిక్ష భవ్యగుణ శ్రీ బంధూక బింబాధరా! నాకాదిస్తుత దక్షమహాని మఘనా నాదూహృదస్నిక్షయీా! లోకాస్తోక సుకృష్ణ దేవి॥ ౨॥

మాకున్ దేహి సుమోక్షమార్యనుత రామాభక్తసంరక్షశ్రీ! పాకారిస్తుతదక్ష దూహృద ధరాభిత్ స్త్రీసహసాక్షనే! సీతన్ వందన మాచరింతు భవకుంభీదారిహరార్యక్షయీా! లోకాస్తోకసుకృష్ణ దేవి॥౩॥

శ్రీకంజాక్ష పునర్భవాసుచినభూ శ్రీవృక్షదావానల! స్తోకానీక విప

కభక భువన స్తోమానురక్షాకటా। క్షాకాకోదరగంధశిక్షు భూతవృక్షా
భక్త మోక్షాహారీ। లోకాస్తోక॥ ౪॥

శ్రీకంఠాద్విపశిక్షు రూపవిభవ శ్రీజిత్ సుహార్యక్షుది। స్తోకాద్భికర
దంతిరక్షునగధృత్ లోలాసుపక్షామణి। స్తోకానేకసుభూమణోక్షువిమల
స్తోమోర్భవాధ్యక్షుయీ। లోకాస్తోక॥ ౫॥

నీకున్ జోకుపరాకు తీకులెసగన్ నిత్రాణమున్ న్నాకుబల్। జోకుల్
మీరనొసంగు రంగవిమలా ర్జోజాతభంగస్తుతా। రాకాశీత మయూఖ
ధాకయుక రంగత్తుంగభంగాహారీ। లోకాస్తోక॥ ౬॥

శ్రీకాంతాయుత భద్రనామనుత వాగ్ శ్రీనేతధాతిస్తుతా। పాకా
రీద్విషఘాతభక్త హృదయఃపద్మాసులద్జ్యోతవ। త్మ్రికాజాతనుతానుగ్రం
థయుత రామామాధవాబోధ్రిపుమీ। లోకాస్తోక॥ ౭॥

శ్రీకంఠీరవ రూపపాలిత ఘనశ్రీ గోప గోపాలజిత్। శ్రీకంఠాఘృత
చాపభవ్యమృగరాట్ చిదూత్రిపభూపాలకా। నాకాద్వైరి ప్రతాపపాప
క్షుణదానవ్యార్యమదూత్రిపయీ। లోకాస్తోక॥ ౮॥

భూకాంతా విలసత్పయోనిధి ఘనద్భూరి నిశాంతాతప। శ్రీకాం
తాయుత భక్తవందిత ఘనశ్రీమూర్తి కాంతానితాం। తాకాంతిన్పృశ
పూర్ణవర్ణిత నిశాంతాకీర్తి కాంతాధృతా। లోకాస్తోక సుకృష్ణదేవిపు
ర సుశ్లోకుల్ సదాదానవాక్। తీకుల్ లౌడు సుకన్నయాహ్వయుల్ తీ
విన్బోధ్రిచు రామప్రభో॥ ౯॥

నిరోష్ఠకంద దశకప్రారంభః॥

శ్రీకరదరదృశ కంధర। కాకోదరనికర శైల ఖండితశతకో। త్ర్యాకరద
యారసార్ద్ర। శ్రీకరయతి సంఘరంగ శ్రీహరికాయా॥ ౧॥

సారంగసదృశలోచన। సారంగ సదృశచికుర వద్గుణదుర్యా। సారం
గరాజయరిహార। సారంగతురంగజనక సారదనృహరీ॥ ౨॥

రామభద్ర శతకము.

అండజశయన సురార్చిత। యండజరాజన్యతురగయండజగాత్రా। యండజహాయజనకాఘున। యండజధృత జనకస్నిగ్ధ హరినరగాత్రా॥ ౩॥

చంద్రగిరియష్టిఖండన। చంద్రసదృశాశ్యసాంద్ర చంద్రికహాసా। చంద్రసిలహారధారా। చందాచ్ఛాదన సనాధిస్తోత్రనరహారీ॥ ౪॥

నీరజలోచనయాచన। నీరజహారి హరిసుధాత్మ నిఖిలసులేఖా। నీరజకర నీరజహారి। నీరజనఖతారచరణ నీరజన్మహారీ॥ ౫॥

నరహార కరుణాకరదర। సురరక్షకయసురసంఘచూర్ణితయరిహృక్। కరసరసీరుహహారిహార। సురకిన్నెర సిద్ధసాధ్య స్తుతహరిగాత్రా॥ ౬॥

గరుడతురంగసురంగా। కరిదరహర సారసాక్ష కాంచనసత్రా। నరనారాయణతనుధృత। ధరధృతకరనఖరతాం దళితహరిందా॥ ౭॥

ఖండితదుష్కృత యతినుత। నింగితహరి దంతకీర్తి నికరనగధృతా। ఛండఘృణిచక్షుకశధృత। ఖండితయరి చక్రచక్రి కాంచనసత్రా॥ ౮॥

తోయదరుచి సుచికుంతల। కాయజశతకోటిసదృశ కరిటిదరహారా। నాయక శ్రీనాయకసుర। నాయకహారి హారతనుధృ నాయకశౌరీ॥ ౯॥

ధరకృష్ణయాఖ్యనగరిని। సరసులు శ్రీలగుమగోత్ర సారసశశియుక్। హరిదంతకీర్తికన్నయ। సిరులలరగ దయనుగాచు శ్రీహరికాయా॥ ౧౦॥

లయగ్రాహి వృత్తదశక ప్రారంభః॥

సారసముఖాపరమ సూరినుతమారుపిత భూరికృపతోడ భవఘోరములదుంపన్। వారిజభవామరులు కోరినను వేడ సురవారముల భక్తజన వారములబ్రోవన్। భూరికృపరామధరభారవరనామమున ధారుణిజనించసుర మారణముగాంచి। చేరిఖరదూషణుల జీరిహరి సైన్యముల మీరినహరిధరణి చారుయశసాందుల్। భూరితర ల్కాదుకుల చా

రువరదానకరు ధీరుడగుకన్నయను దారులను శ్రీలన్। మీరగనుబ్రోచిన సురారిహార ధీరతపురారినుత స్నిగ్ధనగధారి మమపాహి॥ ౧॥

నారదమునీంద్ర సురవారనిధిచంద్ర ఘనసారససుసారసను సారసగధారాం భోరుహాదళాక్షహరి ఘోరవరవష్మఘన సారఘన సారఘన సారఘుశధారా। మారసమ తారనఖ ధారయగ ఘోరయఘ ధారధర మారుదపురారివరస్నిగ్ధా। ధారుణిని తొడుకుల వారినిధిచంద్రులును ధారులగుకన్నయ సుధావచులశ్రీలన్। మీరగను బ్రోచిన సుసారసదళాక్షహరి భూరితరమయిన కృపచేరి మమపాహి॥ ౨॥

పండితసుమర్త్యనుత యండజనృపాలహయ యండజ సదృక్షవచయండజసుఖట్వా। ఖండలసురాగరుడ తండనుతచక్షుఘన మండలసుధీయధర మండలసులోకా। తండసుపిచండభవ ఖండఘనకాండమణి మండితసుహారగళ బండనద్విషద్బ్రి। షండసుచిగండ ద్విజకాండ సుసిఖండ ధృతపండివరలగుడుకుల చండఘృణితేజుల్। నిండుతర శానకరు పండితచకోరశశి దండిగుణుకన్నయ యఖండలసుశ్రీలన్। నుండగనుబ్రోచిన యఖండనగఖండహరి నిండుకృపతండమననుండిమమపాహి॥ 3॥

బంబరసదృక్షకచ స్తంభభవభవ్యయచ కుంభశ్రవణాంతద్విష స్తంభరమసింహా। యంబురుహవక్త్రఘన యంభభవకంధరసుయంబుజధృతాయహిత యంబుధరవాతా। శంబరద్విమత్పిత సుశంబరజజాతనుత శంబధృతగోత్రహరి శంబగృహశంబా। యంబుధినయంబువక యంబునసుదృంచితివి స్తంభభవలగుడుకుల శంబరప్రకాశుల్। డింభకులతోడకెరి డంబరముజూపివర గుంభనపుదానముల సంబరముగల్లనో। అంబుగృహ కన్నయ సుధాంబువచు బ్రోచితివిస్తంభభవ పాహిహరి డింభమమపాహి॥ ౪॥

భీమముఖసోమవిష ధామను సుధామనిధి కామశతశోభిత సుతామరసురామా। వామనశరీరధృత భూమియుతదూహ్నద విరామయ

తి కామకవితామహితరామా। నేమమున భక్తజన స్తోమములఁ బ్రోచితివి తామరసమిత్రధృత పేర్మివరనత్రా। మీమహిమభీమకర ధాములకు రాములకు పేర్మిఁగద కృష్ణపుర ధాములగు తొడు। కామశత శోభితులు స్వామివరకన్నయ సుధామధురవాచులకు పేర్మిమున శ్రీలన్। క్షేమములనిచ్చితివి మీమహిమనాత్మవర ధామముగ నెన్నదను రామ మమపాహి॥ ౫॥

కంసహితమిత్రయతి సంతతికి నత్రయసురాంతక కవీంద్రనుత శాంతివరభావా। సంతతమునిన్ను సుహృదంతరములందుఘన కాంతివరపద్మమునఁ గాంతురుయతీంద్రుల్। చింతలనుబాపియఘ సంతతిని ద్రుంచు కమలాంతకదరూపహరి వింతగభజింతున్ । సంతతము తొషురుల కంతుసమశోభితులు శాంతివరభావుల సురాంతకప్రభావుల్। సంతతము కన్నయకు శాంతమగు శ్రీలశుభసంతతులనిచ్చిన భవాంతమమపాహి॥

వాసవరవీంద్రనుత భాశతసుధాంశుయుత దాసతతివందిత సురాసురవిధారా। నీసరిగభక్తులను బ్రోచుపతిలేడనుచు జూచివర హస్తినుతి జేసి శ్రమబాసెన్। కాశియురమేశ్వరము జూచి వరపుణ్యముల డాశి భవబంధముల బాసెదరుభక్తుల్। శ్రీశపరమేశజగదీశవరతొడుకుల భాసురులు కన్నయ సుభాసయశుశ్రీలన్। మీసమత బ్రోచితివి దాసులముమమ్ము హరిదాసనుతపాహి గుణభూషమమపాహి॥ ౭॥

శ్రీకరభవాద్రిభిదు రాకమలమిత్రధృత శ్రీకరములిమ్ము చామీకరనుసత్రా। స్తోకయసురాళియగ ధాకముల వైరినృప కాకముల ఘూకముల చీకులనుజేయన్। పాకటసుభాంధులను శ్రీకలితసంతతుల శ్రీకొలుపు భక్తవరచాకలితరూపాప్రాకటపు తొడుకుల శ్రీకరులు కన్నయ శుభాకరులదాసగుణ శేఖరులశ్రీలన్। నాకసమజోరులను శీకులనుబ్రోచితివి కాక యసురారి శరధాకమమపాహి॥ ౮॥

సుందరమరందవర బృందముల నందముల చందముల జెందుశుభ

కందవరవాలా! నంధకరక్షీరనిధి మందిర సమస్త దిశలందు యశపూర్ణ యరవిందకరశోభా! కుందవరబృందసుచి నొందురథనందములు పొంద మరుయిందుయశ సుందరులులవుడు! మందరచరాబ్ధిశశి చందమగు కన్నయ సుధాంధపతి శ్రీలచెలువందగను బోచిము! మందరధరాకమల బంధుకులసారదిశలొందు యశపూర్ణముఖ చంద్రమమపాహి॥ ౯॥

మంగళము దేవభవ భంగహరిరూపరమ సంగసువిహంగమ తురంగవారసంగా! నింగిభువియాశల జలంగి సకలాంగముల పొంగుచు సురాంగనల మంగళముగొంచున్! సంగతిగ కమ్రివచ పుంగవుడనంగను జెలంగుదువులోకముల స్వంగకిటిరూపా! మంగళమురంగభవ భంగఖవిపుంగవచ రంగమన మంగళసుభాంగవరలవుసు! మంగళపు గోత్రభవులంగజసదృక్షుచి రాంగువర కన్నయసుభాంగులకు శ్రీలన్! సంగతిగ నిచ్చికృప యింగితము మెచ్చినశుభాంగభవభంగహరసంగమమపాహి॥

సర్వాత్రియాంచ నియమసీసం.

తనువిభాజితకంద యనవరతానంద విదళిత రిపుబృంద విశ్వతుంద! రదననిందితకుంద రమ్యాంఘ్రికురువింద ధృతిశిఖరచ్ఛంద నతసనంద! పోషితముచికుంద పుణ్యాజనాక్రంద పరిహృతాశ్రితనింద వరముకుంద! కరవిజితరవింద సురలోకమాకంద ప్రథితగోవింద సర్వత్ర్యమంద! దళితరిపుగంధవిపులనిత్యప్రబంధ! విగతభవబంధ సదసద్వివేకసంద! ధరణిశ్రీకృష్ణదేవి సత్పురసుధామ! లకుదు కన్నయ్యనాయు సత్సుగుణపేర్మి! పాహిశ్రీరామభద్ర మాంపాహిపాహి॥ ౧॥

అక్షీణకోదండ శిక్షితపాషండ పాలితవేదండ బాహుదండ! పరిభూతగజతుండ భక్షితసన్నండ ఖండవచనతండ కాంతిగండ! విస్ఫూర్తిమార్తాండ విబుధరక్షణశౌండ తసుద్ధృతవేధోండ తార్క్ష్యకాండ! సుగుణమణికరండ నిగమస్తుతిపిఛండ కనకకరండ విగతవితండ! రమ్యకీర్తిప్రకాండ సద్రత్నభాండ! ధృతసిఖిసిఖండ పరిబంధిదృక్ప్రచండ! ధరణిశ్రీకృష్ణ! ౨॥

రామభద్ర శతకము.

సాధారణసీసములు.

వందనమిందిరా సుందరముఖపద్మ యిందిందిరస్సదా నందనీకు। వందనమిదె భవ బంధబృంధవిధార నందనందన ముచికుందనీకు। వందనమయ్యా సనందనాదిమునీంద్ర నందితపదసుగోవిందనీకు। వందనమిదె రదకుందనుందరకంద కందజవరహార బృందనీకు। వందనము భక్తమందిరా నందనీకు। వందనము వాలరుచిర మిళిందనీకు। ధరణిశ్రీకృష్ణ॥ ౩॥

శ్రీరమాపతిరామ సేవకులముగామ మమ్ముబ్రోవవదేల మదనజనక। హరిపరాత్పర సురార్చిత పాదరాజీవ కృపజూడవేమమ్ము కువలయేశ। దాసపోషకనీదు దాసానుదాసత జేసిరక్షించవే జలదగాత్ర। పాహిపాహియటంచు పలుమారుమిము వేడ నన్నుబ్రోవవదేల కన్నతండ్రి। అన్ననిన్నన్న తరమె బ్రహ్మాదిదివిజ। కోటికైనను మముకృప సూటిబ్రోవు। ధరణిశ్రీకృష్ణ॥ ౪॥

అండజదరవాహ యమితవిశ్వాసుమోహ పుండరీకదళాక్ష మందభక్త। రాకేందుదృశవక్త్ర కాకోదరసుమిత్ర నీకువందనమిదే లోకనాథ। సంసారజలధిలో హింస భక్తులకేల కంసాసురధ్వంస గావవయ్య। మును ననేకులునిన్ను మనమునవేడిన ఘనముగాబ్రోచిన దనుజదమన। యెంతవేడినను కాళింతమీదయరాదు పంతమదేలరా కంతుజనక। చింతలన్నియు దీర్చి మీచెంతజేర్చి। రంతుజాయక రక్షించు రమ్యసుగుణ। ధరణిశ్రీకృష్ణదేవి॥ ౫॥

భూధరాధరధ్వంస భిదురసదృక్షమా తవప్రతాపనిరూఢిదలచిచూడ। ధర్మసద్ఘటవర్మ మర్మవిభేధమా తవప్రతాపరూఢి దలచిచూడ। ఘోరసంసృతిసార భారవిధారమా తవప్రతాపనిరూఢి దలచిచూడ। కాకోదరానీకు లోకవిధ్వంసమా తవప్రతాప నిరూఢి దలచిచూడ। సాధుహంస గోత్రసుధాబ్ధిచంద్ర। శంఖచక్రగదాఖడ్గ శార్ఙ్యహస్త। ధరణిశ్రీకృష్ణదేవి॥ ౬॥

దశకంఠలుంఠన విశదయశస్సార ధశదిశత్పూర్ణదాసోహమయ్యా! శశధృతత్పశుపతి విశదధర్మధ్వంస దశరథపుత్రదాసోహమయ్యా! అలినీలకుంతల లలితనానాగసుఖత్వదళితకిల్బిషసుదాసోహమయ్యా!సుందరరదబృంద కుందమందరధ్యాతానంద భావుడనీకు వందనంబు! నందనందనసనకసనందవినుత! పంధ్య మేలదయానిధే పాహిపాహి! ధరణి శ్రీకృష్ణదేవి॥ ౭॥

హరియనంత ముకుంద యచ్యుత కేశవ పరమాత్మమాధవ పాహిపాహి! నందనందన సదానంద భావ భవాద్రి ప్రథిత విధ్వంసక పాహిపాహి! యఖిలలోక శరణ్యాకకుభాంతయశ పూర్ణ పరమదయానిధే పాహిపాహి! శ్రీయుతవరవక్ష శ్రీయదానవశిక్ష వరభక్త సంరక్ష పాహిపాహి! పాహిబ్రహ్మాండభాండ సంపూర్ణ తేజ! పాహివిశ్వేశ జగదీశ పరమపురష! ధరణి శ్రీకృష్ణదేవి॥ ౮॥

ఆశపాశములను గోసివేయునుగదా దాససంరక్ష మీదర్శనంబు! యీషణత్రయనాగ భాసకేసరిగదా దాససంరక్ష మీదర్శనంబు! మస్తకాబ్ధిధ్వంసపారబాడబగదా దాసనంరక్ష మీదర్శనంబు! పాపాత్ములకునైన ప్రాపుగారక్షించు దాససంరక్షమీ దర్శనంబు! పుణ్యామూలంబుభక్తుల పూర్ణసుఖము! దండి సన్మోక్షదాయి మీదర్శనంబు! ధరణి శ్రీకృష్ణదేవి॥ ౯॥

ఎన్నెన్నిజన్మము లెత్తివచ్చినగాని నినుభజించనివాడు నీచతనుడు! ఘనవిద్యధనములు గల్గియుండినగాని నినుభజించనివాడు నీచతనుడు! గజతురంగ పదాతి గల్గియుండినగాని నిను భజించనివాడు నీచతనుడు! గొప్పభూములుయిండ్లు గల్గియుండినగాని నిను భజించనివాడు నీచతనుడు! గాన మానవుడేపొద్దు మానదగదు! నీదుభక్తిదయార్కసా మోదశ్రీద! ధరణి శ్రీకృష్ణదేవి॥ ౧౦॥

భూరియుగళీమధ్య మమత్రికూటంబందు నటనునీలద్యుతి వలము

కానిదు। తోయదోద్భవమగు తొలిమెరుంగునుబోలి పచ్చనై వరిముం టి పగిదిసూక్ష్మ। నాళంబుననణూప మానమై లక్ష్మీస్వరూప నాళము ప్రభారూఢిదనరు। నానాళమునకుపైన నవద్యమగునీదు పరమాత్మ తేజ మభ్యాసనిష్ఠ। నాత్మయోగులుగని బ్రహ్మమతడె। యక్షరుండు పరమ విరాట్ నతండెయందు్రి। ధరణిశ్రీకృష్ణదేవి॥ ౧౧॥

పంచచామర వృత్తదశకప్రారంభః.

నమోనమ స్సరోజలోచనాయ చక్రధారిణే। నమోనమ స్సమ స్తలోక నాయకాయ శార్ఙ్గిణే। నమోనమః పయఃపయోధి నందనీ యుతోరసే। నమోస్తుతేసు లవుదువంశ నవ్యభవ్య సుందరం। క్రమః ప్రకాశకీర్తి వాసకన్న నాయరక్షకం। నమోనమో మోమహాప్రభో నమో నమోస్తుపాహిమాం॥ ౧॥

ధరాధరేంద్ర జాతనేత దండిమిత్ర మిత్రభా। పరాకదేలసారసాక్ష పంక్తికంఠలుంఠనా। కరీంద్రత్రాస ఖిన్నచక్రి కమ్రివాక్సుధారసా। ధ రంసుధాబ్ధిలవుదు నామ దండిగోత్రసంభవం। హరాంశ కన్ననాయ రాట్సురారి భిన్నభక్తకం। వరస్సుశ్రేయదాయకం నువైభవాళినా యకం। మరుచ్ఛదంపురచ్ఛదం మహేశమిత్రపాహిమాం॥ ౨॥

మురాసురాంత రాజవక్షు మానిసన్నుతాహరీ। ధరాధ్రితక్ర రాఘరాసి దైత్యభిన్నభిన్నఘా। వరాహరూపభూపగోప వాణిపత్నిస న్నుతా। ధరం సుధాబ్ధి లవుదునామ దండిగోత్రసంభవం॥ 3॥

తురంగరాజ రాజవక్త్రి దివ్యనవ్యసుందరా। మరుస్సహస్ర శోభి తాంగ మత్తధానవఘ్నరా। ధరాధరా సుతారహీరధార సాద్ర శద్య శా। ధరం సుధాబ్ధి లవుదువంశ దండిగోత్రసంభవాన్॥ ౪॥

సుమంగళంగ జహ్నుజా సుధాంశుఖండగోఫియే। మాతంగవైరిఖం డ నామశాళపీఠిసన్నుతా। నుతించెదన్ దయాంతసాబ్ధి న్గాంచిబోవవే

హారీ! పతంగరాజ ఘోటలవుడు పౌరిథగోత్రసంభవం! రతీపతీసదృశ రూప రాజపుత్రదానదా । సులాను కన్ననాయ శ్రీయశ్రీసతీశ పాహిమాం॥ ౧౭॥

సర్వలఘుసీసము.

మునివినుతవనజపద దినకరజతనయహిత ఘననిగమగణపఠిత కన కవసన! గరుడహయ గురుకరుణ సురసరపమురహరణ పరమపదఖర కిరణ వరరుచినిధి! సతతకవివితతికృత తతచరితరతిపతిను నుతనుత విగ తకలుష పతితప్రవర! దరధరనుహరిహర సుకరిహరి పహరిసదృశ పర మయశస్థిర సుదిశ పరమ! పురుమనఖల దశదిశ చరవర నిఖల నిఖల! ధరణిశ్రీకృష్ణదేవి॥ ౧॥

లోకవర్తమానములు తెలియజేయు సీసములు.

నరసదాతకుసదా సౌఖ్యంబులేదాయె పరమలండీలుబ్ధు పౌరిధుడాయె! భక్తకోటికిసుఖ పౌరిథిమలేదాయె పాపిష్టునకుసదా భవ్యమాయె! మిట్టలమీాదను నట్టడవులలోన పల్లపువరిపంట పండుటాయె! పర మపతివ్రతల్ వరికించనరుదాయె పదుపుసానులగుంపు నిదుపులాయె! భూతదయలేని కఠినులు పూర్ణమాయె! దయయుసత్యంబుగలవారు త గ్గులాయె! ధరణిశ్రీకృష్ణదేవి॥ ౨॥

వాసివన్నెయుమాని వరుసలుచెడిపోయె సంకరవర్ణముల్ చాలనాయె! దానధర్మమేలందు తగుబుద్ధిలేదాయె దండుగఖర్చులు పండుగాయె! దైవభక్తులజూడ దైవాలజూడను పోవుటకయిబుద్ధి బుట్టదాయె! భోగపుసానులు పూసివచ్చిరటన్న ఎంతదూరంబైన యేగుటాయె! అ హాహాకలియుగ ధర్మంబు నిగమవినుత! యెంచశక్యంబుగాదు నిన్నేభ జింతు! పరమకృపతోడ మముబ్రోవు పరమపురుష! ధరణిశ్రీకృష్ణదేవి॥

కాంతలకిచ్చిన కరణిసత్పండిత కోటికిచ్చుట యెంతో కష్టమాయె!

రామభద్ర శతకము.

భక్తిచేమిముసదా భజియించుటలులేక లాహిరిపాటలు లావులాయె। భక్తిమార్గములందు బరగుటలేదాయె జారచోరత్వముల్ జేయుటాయె। పతిమాటలనుమించి సతులుబొంకుచుసదా యితరులపొందుట నతిశమాయె। అహహ కలియుగధర్మంబు నిగమవినుత। యెంచశక్యంబుగాదు నిన్నేభజింతు॥ ౮॥

తనయులావ్వసముపత్ని కనుకూలపరచక పరకాంతలను పతుల్ పొందుటాయె। బొంకుమాటలుసదా రంకుమాటలుగాని నిజమాడుప్రజలను నమ్మరయిరి। అత్తకుకోడండ్రు అధికులయియుండిరి తండ్రికిమించిన తనయులయిరి। పెండ్లాలులంజెలు పెద్దదేవతలయిరి తల్లిదండ్రులమాట దబ్బరాయె। అహహ కలియుగధర్మంబు నిగమవినుత। యెంచశక్యంబుగాదు నిన్నేభజింతు॥ ౯॥

న్యాయమంతంతట నిలిచిపోవుచునుండె అన్యాయమంతట అధికమాయె। ఒకజాతిశిశువు వేరొకటబుట్టుటలాయె వికృతరూపంబులు ప్రకటమాయె। ఆశపాశములెల్ల అధికమయిరాజిల్లె దండిమోహముల చేదగులుటాయె। అహహ కలియుగధర్మంబు నిగమవినుత। యెంచశక్యంబు గాదు నిన్నేభజింతు॥ ౧౦॥

జ్ఞానగీతములు.

కామమునకన్నుగానక ఘనతమీరు। నామమెన్నగనేరని పామరులును। రామతారకమంత్రంబు రసికకరము। కన్నయాహ్వాయుబోధించిన కమలనాభ॥ ౧॥

తల్లిదండ్రులు భార్యలు తనయసఖులు। గృహము పశువశుభృత్యులు బాంధవులును। కలను గన్నట్టి యర్థముల్ గాకనిజమె। కన్నయాంహ్వాయు బోధించిన కమలనాభ॥ ౨॥

బ్రహ్మవిష్ణురుద్ర బహువిదరూపముల్। మీమహత్తువల్ల మెలగు

చుండు। లోకమందు నీవు లేనిచోటున్న దే। కన్నయాఖ్యబ్రోచు కమ
లనాభ॥ 3॥

వాలిద్రుంచనగునవడి కోతివారధి। దాటనగు నపర్వతములు నీటి
మీద। తేలనగున మీమహత్త్వముగాక। కన్నయాఖ్యబ్రోచు కమల
నాభ॥ ౪॥

దాసజనరక్షకత్వము దగునుమీకు। కూరబుద్ధులఖండింపభూరిమ
హిమ। మీకుజెల్లునుగాక యీలోకమందు। కన్నయాహ్వాయు బ్రో
చిన కమలనాభ॥ ౫॥

పంచముద్రలు యోగముల్ ప్రణవకళలు। మంత్రమంత్రార్థ తం
త్రముల్ మహితశ్రుతులు। ప్రకృతిసంబంధములుగాక పోర్థమగునె।
కన్నయాహ్వాయుబ్రోచిన కమలనాభ॥ ౬॥

ఎంతధనమున్న విద్యయు నెంతయున్న। బంధుమిత్రులు కాంతలు
ప్రబలియున్న। వెంటనేతెంచు వస్తువు నొకటిలేదు। కన్నయాహ్వాయు
బ్రోచిన కమలనాభ॥ ౭॥

మిమ్ముగొల్చువాడు మీసేవజేయుచు। నుండువాడు మిమ్ము దండి
గాను। నాత్మదలచువాడు నందుకైవల్యంబు। కన్నయాఖ్యబ్రోచు క
మలనాభ॥ ౮॥

ఎండమావులబడు నుండెడి జలమట్లు। సుక్తిరజితభ్రాంతి జెలగు
జగము। మిమ్ముజేరచలన మింతైన గల్గునె। కన్నయాఖ్యబ్రోచు క
మలనాభ॥ ౯॥

పాపసంహరణంబు భవ్యరమీనామంబు యరిభీకరంబు మీశరచ
యంబు। సిరికినివాసంబు చెలగుమీవక్షంబు మృదుపల్లవంబు మీపద
యుగంబు। సీతాంశుబింబంబు మీతరుణాస్యంబు దాసావనంబుమీద

శీనంబు। నిర్జరసుఖదంబు మీబాహుయుగ్మంబు మహిమాస్పదంబు మీమానసంబు। సకలసౌఖ్యంబు మీగుణ ప్రకటనంబు। బహువిచిత్రంబు తలప మీప్రాభవంబు॥ ధరణిశ్రీకృష్ణదేవి॥

సీ॥ కరికరజలధర హరిదరంబుల నేలు కమ్రోరుకచమధ్య కంఠములును। సోమబింబాంబుజ శుకముల నదలించు వదనోష్ఠపదమృదు వచనములును। చంద్రికాచందన కుందలతల సెంచు హాససౌరభరదనాంగములును। గజరాజచంపక ద్విజరత్నముల బోలు గమననాసేక్షణ గండములును। వెలయుమిథిలాధిపాత్మజ వేట్కతోడ। నూతసందోహసుమవృష్టి జెలగఁగొనుచు। ఘనతసాకేత కేగిన కమ్రవచన। వినుత నీకు మ్రొక్కెద బ్రోవవె నిగమవినుత॥ ధరణిశ్రీకృష్ణదేవి॥

సఖయనీపొక్కిలి రకమంద నేరక పున్నాగమక మెక్కి చిన్నబోయి। కలికినీనూగారు తులగాక పన్నగం బిలబోరగిలబడి బిలము దూరె। గరి తనీవేనతి పురుడుగాలేక సిఖండంబు కేకి వెన్నండ జేరె। సనబోడి నీచూపు కెనగాక మదసప్రదరము లేతీగెల మరుగుజొచ్చె। వరుసననియు ముఖవర్ణ గరిమదరిగి। సిరము వొంచుక దలకుందు కరుగు మొరుగు। ననుచు ధరజతో సరసోక్తు లాడునట్టి। తవపదాంభోజములుగొల్తు దైవరాయ। కరుణరక్షించవేమమ్ము కమ్రవచన॥ ధరణిశ్రీకృష్ణదేవి॥

మత్స్యరూపతన నామకుగ సోమకు మీటి తామేటివై మేటి ధరముదాల్చి। సూకరాకృతి దేవ భీకరుదును మాడి నృహరివై దైత్యేంద్రు నహమడంచి। ఖర్వత్వమున బలి సర్వమూర్వరగొని రామతభూమిమస్తోమమాపి। రాజవిస్మృతిని ఘోరాజివిరాజిలి సీరివై యేరున నూరువ్రాల్చి। బుద్ధరూపత బౌద్ధుల సుద్దులణచి। కలికివై రిపు కులముల కులుకుగొలిపి। వెలయు నీపదిరూపముల్ దలతుగొలుతు॥ ధరణిశ్రీకృష్ణదేవి॥

మంగళమస్తువిహంగమపుంగ వరంగ దుత్తుంగ తురంగనీకు। శుభమస్తు పద్మోద్భవ భవేంద్ర ముఖమరుదభయప్రద ప్రభు విభవనీకు। బల

మస్తురోహణా చలజాతకులరత్న వలమానకుండల వలయనీకు। పఠమోస్తువిజయాది సుజనాభ్రితజరూప నిజదయారక్షిత విజయనీకు। నిత్యశుభమస్తుపాలిత సత్యనీకు। కీర్తిరస్తుయశోధన మూర్తినీకు। ధరణిశ్రీకృష్ణదేవి సత్పురసుధామ। లగుడు కన్నయ్యనాయ సత్సుగుణప్రేమ। పాహిశ్రీరామభద్ర మాంపాహిలలరు॥

శ్రీ నిముషకవిగోత్ర క్షీరాబ్ధివరసుధా ఘృణియనదనరిన ఘనుడుయెల్ల। రాజాహ్వయులువారి రమ్యపుత్రికుడైన తిరుమలరాజాఖ్య ధీరమతులు। సుబ్బరారాఖ్యలు సుతులు నిర్వురు వీరి కందు చిన సుబ్బరాజాంహ్వాయుండు। చాయమాంబికయందు సుతులనల్వురగాంచె వేంకటరాజాఖ్య వెలయనిర్వు। రందునిర్వురు తమజనకాహ్వయులును। నందు రెండవపుత్రుడనందతనయు। నీకరుణకృతిరచించితి నాకుశిరుల। వేగదయనేవవె రామ భోగిశయన। ధరణిశ్రీకృష్ణదేవి సత్పురసుధామ। లగుడు కన్నయ్యనాయ సత్సుగుణప్రేమ। పాహి శ్రీరామభద్ర మాంపాహిలలరు॥

రామభద్ర శతకము

సంపూర్ణము.

[redacted]

శ్రీ రామచంద్ర శతకము

SL NO. 495

13455